## రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

2లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 10 మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



- అడిగింది ఇచ్చుకో
- కట్టడం చేపట్టుకో' అంటూ వ్యవహారం?
- ప్రభుత్వ ఆదాయానికి గండి -- 111 జీవో పేరుకేనా?
- పెద్దంబావిగా జెసిబి సహాయంతో సెల్లార్ తవ్వకం

7లో..

# మొయినాబాద్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల అల్లకల్లోలం



మొయినాబాద్: మార్చ్ 09 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా వందల సంఖ్యలో భవనాలు నిర్మాణం పొందుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు కళ్లుమూసుకుని కూర్చున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "అడిగింది ఇచ్చుకో -- అక్రమ నిర్మాణం చేపట్టుకో" అనే విధంగా వ్యవహారం సాగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా 111 జీవో అమల్లో ఉన్న ప్రాంతాల్లోనూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని సమాచారం. పర్యావరణ పరిరక్షణ కోసం అమలు చేస్తున్న 111 జీవో కేవలం కాగితాలకే పరిమితమైందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరగడం వల్ల ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ నష్టపోతోందని నిపుణులు చెబుతున్నారు. డ్రైనేజీ సౌకర్యం లేకుండా, కనీస మౌలిక వసతులు లేకుండా అనేక భవనాలు నిర్మించబడుతున్నాయి. ఫలితంగా వర్షాకాలంలో నీటిముంపు సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు

## ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని

రాజేంద్రనగర్, మార్చి 09 (ప్రజా జ్యోతి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు



## మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజూ మహిళలను గౌరవించుకోవాలి: ఎమ్మెల్యే శ్రీ గణేష్

బోయిన్పల్లి, మార్చి 09. (ప్రజా జ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం వార్డు--2 రసూల్పూర్ 105 గల్లీలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా



# బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం

**-కే చందు యాదవ్, టి రామకృష్ణ**



**శేరిలింగంపల్లి, మార్చ్ 09 (ప్రజాజ్యోతి):** బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో. తాసిల్దార్ మహిపాల్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే చందు యాదవ్ హాజరై అనంతరం మాట్లాడుతూ... బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేయడం జరిగినది. బీసీలు పెద్ద జనాభాలో ఉన్నప్పటికీ, వారికి సమానంగా న్యాయం జరగడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలు అన్ని రంగాలలో ఉన్నప్పటికీ, వారు వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకపై జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించి, బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరారు. బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మార్చి 20న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు 50,000 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్

**కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాలి.**

అట్రాసిటీ చట్టాన్ని బీసీ కులాలకు కూడా వెంటనే వర్తింపజేయాలి. కేంద్రంలో ఒక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బ్యాంకులతో సంబంధం లేకుండా, బీసీలకు చెందిన చిన్న వ్యాపారులకు వ్యక్తిగత రుణంగా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి కేంద్రం మరియు రాష్ట్రంలో నామినేటెడ్ పదవులలో బీసీలకు 50% రిజర్వేషన్లు కేటాయించాలిత్వరలో జరగనున్న స్థానిక సంస్థల జెడ్ పి టి సి, ఎంపీటీసీ ఎన్నికలలో బిసి లకు 50% రిజర్వేషన్లు కేటాయించాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల పిల్లలకు ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకురావాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ తుపాకుల రాములు రంగారెడ్డి జిల్లా నాయకులు కె. వెంకటస్వామి కె. సుధాకర్ శేరిలింగంపల్లి సహాయ కార్యదర్శి శ్రీను మండల నాయకులు నారాయణ రామస్వామి రఘు పాల్గొన్నారు.

# అస్మత్‌పేట్‌లో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా

**-మహిళలను శాల్వాలతో సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

**-మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అస్మత్‌పేట్ బస్తీ మహిళలు, నాయకులు**




**బోయిన్‌పల్లి, మార్చి 9 (ప్రజా జ్యోతి):** జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 264వ డివిజన్‌లోని ఎస్సీ బస్తీ వర్కర్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్, అస్మత్‌పేట్‌లో బస్తీ మహిళల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై మహిళలను శాల్వాలతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ సెక్రటరీ హరినాథ్, గడ్డం నర్సింగరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రీ యాదగిరి, బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్, దేవేందర్, శ్యామ్, మధు తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే బస్తీ మహిళలు పద్మలత, సుమలత, బి. పోచమ్మ, సుజాత, భారతి, లత, విద్య, స్వరూప, పద్మ, మంగమ్మ, రంగమ్మ, గంగమ్మ, ఎల్లమ్మ, పుష్ప, సమ్మక్క, పూజ, మానస, స్వప్న, సోనీ, రమాదేవి, ఉమా, విజయ, కవిత, శాంతి, స్నేహ, సునీత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంగయ్య బస్తీలో శిధిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**తహసీల్దార్ బిక్షపతి**
**బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్‌పల్లి, మార్చి 9 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు--7 గంగయ్య బస్తీలో 35 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిర్మించి పేదలకు కేటాయించిన ఇళు ్లు ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకున్నాయి. ప్రమాదకరంగా మారిన తమ ఇళ్లను కూల్చివేసి కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ఇటీవల బస్తీ వాసులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. బస్తీ వాసుల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం తిరుమలగిరి తహసీల్దార్ బిక్షపతిని వెంటబెట్టుకుని గంగయ్య బస్తీని సందర్శించారు. అక్కడ శిధిలావస్థకు చేరిన ఇళ్లను తహసీల్దార్‌తో కలిసి స్వయంగా పరిశీలించారు. అనంతరం బస్తీ వాసులతో మాట్లాడుతూ అందరూ ఏకగ్రీవంగా అంగీకరిస్తే పాత ఇళ్లను కూల్చివేసి కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మరియు అధికారులతో చర్చించి వెంటనే కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. ప్రాసెస్ పూర్తి అయ్యి భూమిపూజ జరిగిన రోజునుంచే పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్వయంగా బస్తీకి వచ్చి తమ సమస్యలను తెలుసుకుని కొత్త ఇళ్ల నిర్మాణానికి ముందుకొచ్చినందుకు బస్తీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సరిత, మురళీ ముదిరాజ్, జూలియస్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, మార్చి09. (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు (ముఖ్యమంత్రి వ్యవహారాలు) నరేందర్ రెడ్డి సోమవారం శాసనసభ లో రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ధృవీకరణ పత్రం అందుకుంటున్న సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఉప సభాపతి రాంచందర్ నాయక్ , ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొని అభినందనలు తెలియజేశారు.



# శ్రీ సోనేశ్వర స్వామి దేవాలయ 23వ వార్షికోత్సవం ఘనంగా

**-శ్రీ పార్వతీ సోనేశ్వర స్వామి శాంతి కళ్యాణంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**- ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్‌పల్లి, మార్చి 9 (ప్రజా జ్యోతి):** కొండాపూర్ మసీద్‌బండ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ సోనేశ్వర స్వామి దేవాలయ 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయంలో శ్రీ పార్వతీ సోనేశ్వర స్వామి శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గౌడ్, రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం-ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్ మార్చ్ 9 ప్రజా జ్యోతి** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సత్య నగర్, రవీంద్ర రెడ్డి నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్ మరియు శిబిర కాలనలో గత కొంతకాలంగా ప్రజలు సింగిల్ ఫేస్ విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కాలనీ ప్రజలు ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకెళ్లడంతో అరుణ్ వెంటనే స్పందించి మన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో సంబంధిత అధికారులతో మాట్లాడి యుద్ధప్రతిపాదికన సమస్యను పరిష్కరించారు. సింగిల్ ఫేస్ సమస్యను తొలగించి, 3-ఫేస్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. సెభేరా కాలనీలో పాత స్తంభాల స్థానంలో కొత్త కరెంటు పోల్స్ వేయించి విద్యుత్ సరఫరాను మెరుగుపరిచారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, అడిగిన వెంటనే స్పందిస్తూ అభివృద్ధి బాటలో నడుస్తున్న మందముల్ల పరమేశ్వర్ రెడ్డి కి యువ నాయకుడు అరుణ్ కు అధికారులకు కాలనీ వాసుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాచారం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జాన్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ సంబరాలు.



**ఉప్పల్ మార్చ్ 9 ప్రజా జ్యోతి** ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బారాస మహిళ నాయకురాళ్లను సోమవారం వారి నివాసంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా డివిజన్ మహిళా నాయకురాలకు మాజీ కార్పొరేటర్ శాంతి శాలువాలతో సత్కరించి చీరలు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి విట్టల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్ వాసు రోహిత్ ఈశ్వర్ జయరాజ్ సుగుణాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఉప్పల్ కె కె ఆర్ గార్డెన్స్ లో మహిళా దినోత్సవ వేడుకల్లో రజిత పరమేశ్వర్ రెడ్డి

**- నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ఉమెన్స్ వింగ్ ప్రసన్న బోల్డ్, గోనె ఫిలిప్పు ఆధ్వర్యంలో**



**ఉప్పల్ మార్చ్ 9 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం ఉప్పల్ డివిజన్ కే కే అర్ గార్డెన్స్ లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ఉమెన్స్ వింగ్స్ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు ప్రసన్న బోల్డ్ పిలిప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం (×ఔణ) అనేది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రాజకీయ విభాగాలలో మహిళల విజయాలను గుర్తించి గౌరవించడానికి వార్షిక ప్రపంచ వేడుక ఈ దినోత్సవం అనేక రంగాలలో మహిళల విజయాలను గుర్తించడానికి సమానత్వం కోసం వాదించడానికి అంకితం చేయబడింది ఈ కార్యక్రమంలో ఫిలిప్ గోనె బిషప్ సంధ్య ఆనంద్ గణమ్మ దయానంద ఇమాన్యుల్ యన్ సీసీ మహిళలు పాల్గొన్నారు

## హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేత



**ఉప్పల్ మార్చ్ 9 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి వైద్య విద్యకు అయ్యే ఫీజును ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా చెక్కుల రూపంలో అందజేశారు. 15 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేయడం జరిగింది. శిదాదాపు 10 లక్ష రూపాయల చెక్కులురి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ బి యల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినందనీయం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు ,చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలి

**- బీసీ సంఘం జిల్లా సీనియర్ నాయకుడు ఎం. ప్రభు లింగం**
**- 50% రిజర్వేషన్ కోసం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా**
**- ఎమ్మార్వో కృష్ణయ్యకు వినతి పత్రం అందజేత**



**చేవెళ్ల మార్చి 09(ప్రజా జ్యోతి):** బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన కమిటీ నేతలు బీసీ సంఘం రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు ఎం. ప్రభు లింగం, సీపీఐ నాయకుడు బానోదు సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం చేవెళ్ల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మండల బీసీ సంఘం అధ్యక్షుడు పడమటి వెంకటయ్య అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు ఎం. ప్రభులింగం, సీపీఐ నాయకుడు బానోదు సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాపయ్య, మాధవి, సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజూ మహిళలను గౌరవించుకోవాలి: ఎమ్మెల్యే శ్రీ గణేష్

**బోయిన్‌పల్లి,మార్చి 09.(ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం వార్డు--2 రసూల్‌పూర్ 105 గల్లీలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రతి మగవాడి విజయం వెనుక మహిళ పాత్ర తప్పనిసరిగా ఉంటుందని అన్నారు. సృష్టిలో ప్రతి సృష్టి చేయగల శక్తి మహిళలకే ఉందని, తన రాజకీయ ప్రయాణంలో మరియు విజయాల్లో కూడా నియోజకవర్గ మహిళల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం రోజున మాత్రమే కాకుండా ప్రతిరోజూ మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి తమ కుటుంబాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని చెప్పారు. మహిళల అభివృద్ధి కోసం వ్యక్తిగతంగా తాను కూడా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, నరేష్, నయీమ్, యాదగిరి, ఆంజనేయులు, యూసఫ్ భాను, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత మహిళాభ్యుదయం మహిళా దినోత్సవ ప్రత్యేకత




**శేరిలింగంపల్లి, మార్చ్ 09 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సి ఆర్ ఫౌండేషన్-మహిళా సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో హైదరాబాద్ కొండాపూర్ లోని సి ఆర్ ఫౌండేషన్ లో ఇంద్రజిత్ గుప్తా హాల్లో జరిగింది. మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జ్యోస్యబట్ల కల్పన అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పిల్లల వైద్య నిపుణురాలు, మాగ్నా సెంటర్ ఫర్ ఒబేసిటీ, డయాబెటిక్,ఎండోక్రైనాలజీ డాక్టర్ శివరంజని సంతోష్ మాట్లాడుతూ... ఓఆర్ఎస్ ప్రాముఖ్యతను మార్కెట్ మోసాలను వివరించి అప్రమత్తంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు ఇప్పుడు కొనుగోలు చేసే ఓ ఆర్ ఎస్ డబ్ల్యూహెచ్ ఓ ప్రమాణాలకు అనుగుణంగా మరియు ప్రసిద్ధి చెందిన ఫార్మసీలు లేదా ఆసుపత్రుల నుండి వస్తాయని నిర్ధారించుకోవాలి. క్రీడా పానీయాలు, సోడాలు,తీపి శక్తి పానీయాలను చికిత్స చేయడానికి ఎప్పుడూ ఉపయోగించకూడదని ఆమె సూచించారు. ఉస్మానియా మెటర్నిటీ ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ డి. ప్రతిభ ఈ సభలో గౌరవ అతిథి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారనే విషయం మరవకూడదని, కుటుంబం సజీవంగా సాగాలంటే మహిళ కారకురాలు అని వక్కాణించారు. కార్యక్రమం మొదట సి ఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె నారాయణ మ్లాడుతూ ఫౌండేషన్ ప్రాముఖ్యతను, ఫౌండేషన్ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం, మహిళా సంక్షేమ కేంద్రం, ఎన్ ఆర్ ఆర్ రీసెర్చ్ సెంటర్, సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ, చిల్డ్రన్స్ లైబ్రరీ, సి ఆర్ పాలిక్లినిక్, డైగ్నోస్టిక్ సెంటర్లను గురించి వివరించారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను ఈ సందర్భంగా సత్కరించారు. డాక్టర్ శివరంజని, డాక్టర్ ప్రతిభ,డాక్టర్ అరుణ,డాక్టర్ కే రజని, జోస్యభట్ల కల్పన,టిఎం ఉషరాణి, నలిని,వి. లలిత,వి లక్ష్మి, మమత, అరుణకుమారి , జోస్న ,విజయలక్ష్మి ,పల్లా విజయ,టీచర్స్ కు,వర్కర్స్ కు, కమిటీ మెంబర్స్ కు సన్మానం చేశారు. కార్యక్రమం చివర ఇటీవల పలు కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం జరిగింది. మహిళా సంక్షేమ కేంద్ర విద్యార్థులు తమ పాటలతో అలరించారు. తొలుత అతిథులను వంకా లక్ష్మి వేదిక పైకి ఆహ్వానించగా, మహిళా సంక్షేమ కేంద్ర కమిటీ సభ్యులు వి. లలిత వందన సమర్పణ చేశారు.

# రాబోయే వేసవి కాలం దృష్ట్యా భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**బోయిన్ పల్లి, మార్చి 09. (ప్రజా జ్యోతి):** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైలు కార్యకలాపాల భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్‌తో పాటు జోన్‌కు చెందిన ప్రధాన విభాగాధిపతులు పాల్గొన్నారు. విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు నాందేడ్ డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్‌ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైలు మార్గాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ట్రాక్‌లు అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునేలా బలోపేతం చేయడం, అవసరమైన చోట క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించడం, ట్రాక్‌ల వద్ద బ్యాలస్ట్ ఫిల్లింగ్ సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే వేసవి కాలంలో రైళ్లలో ఎటువంటి అగ్నిప్రమాదాలు జరగకుండా దక్షిణ మధ్య రైల్వే చేపడుతున్న అగ్నిమాపక భద్రతా డ్రైవ్‌పై కూడా సమీక్ష



నిర్వహించారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, పనులు పూర్తైన తర్వాత పని ప్రదేశాల్లో నిర్మాణ సామగ్రి మిగిలి ఉండకుండా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదనంగా ప్రైవేట్ సైడింగ్‌లు మరియు గూడ్స్ షెడ్‌ల వద్ద సీసీటీవీ కెమెరాల ఏర్పాటు అంశంపై కూడా జనరల్ మేనేజర్ సమీక్ష నిర్వహించారు. రైల్వే కార్యకలాపాలు సురక్షితంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.

## బోయినపల్లి లో ఘనంగా ఇఫ్తార్ విందు ప్రముఖుల హాజరు

**బోయినపల్లి, మార్చు 9. (ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బోయినపల్లి ప్రాంతం కంటోన్మెంట్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు సోమవారం పలువురు ప్రముఖులు హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. సామాజిక సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు యువ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి మెద్చల్ ఎమ్మెల్యే, తెలంగాణ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్రా రెడ్డి, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నే కృష్ణాంక్, తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. అదేవిధంగా సకీనా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోహైల్, దర్గా చోటు, టింకు గౌడ్, ఇర్ఫాన్ (ఐప్రో ఫిట్నెస్ జిమ్), హాషిమ్, సయ్యద్ మన్సూర్, ఫహాద్, సోహైల్, ఫరాజ్, సల్మాన్ అడ్వకేట్స్, రజ్జాక్, బబ్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా జీవించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.



# ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్లను పూర్తిగా పరిష్కరించాలని

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**మున్సిపల్ కమ్యూనిటి హాల్ ను, బస్తి దవాఖాను సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**





**రాజేంద్రనగర్, మార్చి 09 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ పైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ శంషాబాద్ లోని మున్సిపల్ కమ్యూనిటి హాల్ ను, బస్తి దవాఖాను సందర్శించి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. బస్తీ దవాఖానకు వచ్చే వారికి అందిస్తున్న వైద్యం వివరాలు, మందుల వివరాలు డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానలో చేస్తున్న రక్త పరీక్షలు, అందిస్తున్న వైద్య సేవలు, మందుల గురించి దవాఖానకు వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వివరాలు రిజిస్టర్ నందు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రతగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయాలని అన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజపాలన ప్రగతి ప్రణాళిక పనులు పక్కాగా అమలు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రతి కార్యాలయంలో అవసరమైన చోట ఏమైనా మరమ్మత్తులు, పెయింటింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని, ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. రోజు వారీగా సేకరించిన తడి, పొడి చెత్తను సెక్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా, దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండరావిరాల లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీడీవో శ్రీవాణి, మెట్టు ఎస్సై ప్రియాంక రెడ్డి**

**కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన మహిళలు**



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 09 (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అబ్దుల్లా పూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామపంచాయతీలో సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్, పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధిలో మహిళల పాత్రలను గుర్తించి ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో యు. శ్రీవాణి, గౌరవ అతిథులు అబ్దుల్లాపూర్మెట్ ఎస్సై కుమారి పి.ప్రియాంక రెడ్డి, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, ఐసిడిఎస్ సూపర్వైజర్ వనజ, సిసి సుశీల, జెడ్పిహెచ్ఎస్ వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహిళ సాధికారతను,తమ అనుభవాలను గ్రామ మహిళలతో పంచుకొని తమ ఎదుగుదల వెనుక ఉన్న కృషి పట్టుదలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ తాను ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తినని, విజయం అనేది ఒక్క రోజుతో ఫలించేది కాదని ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నేడు తాను ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ మంచిగా పని చేస్తున్నారని, భవిష్యత్తు గ్రామాభివృద్ధి కోసం ఆయన నూతన ప్రణాళికలో రూపొందిస్తున్నారన్నారు. అనంతరం ఎస్సై ప్రియాంక రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులంటే చులకనగా చూడవద్దని, చిన్నతనంలో తాను కూడా ప్రభుత్వ బడిలోనే విద్యనభ్యసించి నేడు ప్రభుత్వ ఉద్యోగిగా ఎదిగానన్నారు. ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదుగుతారన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యను అభ్యసించిన వారు నేడు ఉన్నత స్థాయిలో నిలిచారని ఆమె గుర్తు చేశారు. నాడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు తమకు నచ్చిన రంగాలను ఎంచుకొని విజయపథంలో దూసుకు వెళ్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో తమ ప్రతిభను చాటి చెబుతున్న మహిళా అధికారులు బండ రావిరాల సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ ను అభినందించారు. విద్యావంతుడు,తెలివైన కంది కంటి విజయ్ కుమార్ వంటి వ్యక్తి మీ గ్రామ సర్పంచిగా రావడం గ్రామాభివృద్ధికి ఒక మంచి సంకేతం అన్నారు. మహిళా దినోత్సవం నాడు మహిళలకు స్ఫూర్తిని కలిగించేలా ఒక మంచి కార్యక్రమానికి రూపం ఇచ్చిన ఆయన అభినందనీయుడన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందని, తమ గ్రామ పంచాయతీలో గల ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చి ఇతర ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. మహిళలు ఏదైనా పథకం కింద లోన్లు మంజూరు అయితే ఆ డబ్బులను అనవసర ఖర్చులకు వినియోగించకుండా ఏదైనా వ్యాపారం మొదలుపెట్టి అంచలంచలుగా ఎదగాలన్నారు. వెయ్యి రూపాయల కోసం చేయి చాచే స్థాయి నుండి మీరే ఇతరులకు పదివేల రూపాయలు సాయం చేసే స్థాయికి ఎదగాలన్నారు. బండ రావిరాల గ్రామంలో టిఫిన్ సెంటర్ లేక గ్రామస్తులు పక్క గ్రామానికి వెళుతున్నారని, ఎవరైనా టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే తన వంతు పదివేల రూపాయలు అందిస్తానన్నారు. ఒక ఇంట్లో మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం అంతా విద్యావంతులు అయ్యేలా మహిళ తీర్చిదిద్దుతుందన్నారు. ఇంట్లో ఎదిగే ఆడపిల్లలకు ఇలా ఉండాలి,ఇలా ఉండకూడదు అంటూ తల్లిదండ్రులు వారికి కండిషన్స్ పెడతారని, మరి మగ పిల్లల విషయంలో వారికి ఎందుకు జాగ్రత్తలు చెప్పరని అన్నారు. మగ పిల్లల విషయంలో కొందరు తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం వల్ల కొన్ని అనర్థాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలానికి చివరగా ఉన్న తమ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని ఎంపీడీవో శ్రీ వాణి తమ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఏ విషయంలోనైనా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కందికంటి విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సమాజ సేవలు మరియు విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్న మహిళా మణుల గొప్పదనాన్ని గుర్తిస్తూ కంది కంటి విజయ్ కుమార్ శాలువా కప్పి,మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా మణుల కోసం సర్పంచ్ గ్రామపంచాయతీ ఆవరణలో భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, గ్రామ వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్, ఎడవల్లి సుస్మిత రమేష్, ఏపుల హరికృష్ణ, కంది కంటి అనూష ప్రవీణ్, గుండ్ల భవాని శివ ముదిరాజ్, కొత్త అరుణ్ కుమార్ గౌడ్, కోదాసు మణెమ్మ, కంది కంటి నర్సింగ్ రావు, నెమరుగోముల మహేష్, మహిళా సంఘాల నాయకులు, ఆశా వర్కర్స్, గుండోజి రంగదాస్, ట్యూషన్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, మహిళా మణులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా హైడ్రోపోనిక్ గంజాయి పట్టివేత

**ఇద్దరు ప్రయాణికులను అరెస్టు చేసిన కస్టమ్స్ అధికారులు**

**వారి వద్ద నుండి 3.18 కోట్ల విలువ చేసే, 9.10 కిలోల హైబ్రోపోనిక్ గంజాయి స్వాధీనం**



**రాజేంద్రనగర్, మార్చి 09 (ప్రజా జ్యోతి)** గుట్ట చప్పుడు కాకుండా విదేశాల నుండి అక్రమంగా గంజాయి సరఫరా చేస్తూ కస్టమ్స్ అధికారులకు పట్టుబడ్డ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కౌలాలంపూర్ నుండి వచ్చి ఎయిర్ ఏషియా (శాఖ-069) విమానం శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది అనంతరం ప్రయాణికులు విమానాశ్రయం లోకి వస్తుండగా ఇద్దరు ప్రయాణికులపై కస్టమ్స్ అధికారులకు అనుమానం వచ్చి ఇద్దరినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న లగేజ్ బ్యాగులను, వారిని స్కానింగ్ చేయగా బరువుతో ఉన్న లగేజ్ బ్యాగులో రెండు పార్సెల్ అనుమానంగా కనిపించాయి, వాటిని బయటకు తీసి పరిశీలించగా హైడ్రోపోనిక్ గంజాయిగా కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ప్రయాణికులవుత నుండి 3.18 కోట్ల విలువ చేసే 9.10 కిలోల హైబ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అత్యాధునికంగా వంద పడకల ఆసుపత్రినీ తీర్చిదిద్దుతాం..

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పనకు రూ.5.31 కోట్లు**

**-ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**



**నందిగామ, మార్చ్ 09(ప్రజాజ్యోతి);** షాద్ నగర్ వంద పడకల ఆసుపత్రిని అత్యధిక సదుపాయాలతో, పూర్తిస్థాయి వసతులతో నిర్మాణం చేపట్టబోతున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. లింగారెడ్డిగూడెం శివారులోని అలీసాబ్ గూడ వద్ద నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పన కోసం అదనంగా రూ. 5.31 కోట్లు ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఎమ్మెల్యే శంకర్ స్థానిక సర్పంచ్ వంశీ రాజు, ఉప సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో తన చేతులో మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈమెల శంకర్ మాట్లాడుతూ మంజూరైన నిధుల ద్వారా ఆసుపత్రిలో ప్రహరీ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, మెడికల్ ల్యాండ్రీ, మోడ్రన్ కిచెన్ షెడ్, పార్కింగ్ షెడ్, మార్చురీ భవనం, బయో వేస్టేజ్ నిర్వహణ లను చేపడుతామని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అత్యాధునిక వైద్యం ఇక్కడ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే నిర్మాణం పనులు పూర్తి చేసి ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కార్యనిర్వహణ అధికారి డాక్టర్ విష్ణువర్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామస్తులు కందూరి అంజయ్య గౌడ్, రంగంపల్లి రమేష్ గౌడ్, వార్డు సభ్యుడు మల్లేష్ యాదవ్, వీరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, మంగలి రమేష్, అరుణ్ కుమార్, మహమ్మద్, గంటల శంకరయ్య, పక్కనే నరేష్, గోద జంగయ్య, ఖదీర్, విగ్నేష్, బాలరాజు గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యం మరియు క్రమశిక్షణ క్రీడాలతోనే సాధ్యం

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ముగిసిన ఎంపియల్ ప్రీమియర్ లీగ్ సీజన్-10**

**క్రీడాకారులకు బహుమతులు అందించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



**నందిగామ, మార్చ్ 09(ప్రజాజ్యోతి):** క్రీడలు శరీరాన్ని దృఢంగా ఉంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతాయని అనేక జబ్బులను దూరం చేస్తాయని,క్రీడాకారులలో క్రమశిక్షణ నైతిక విలువలను పెంపొందించడానికి దోహదపడతాయని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. నందిగామ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎంపియల్ లీగ్ సీజన్ 10 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. విన్నర్ గా మొదల్లగుడ టీం మరియు రన్నర్ గా మజీద్ మామిడిపల్లి టీంలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ మోత్కూరి హనుమంత్ రెడ్డి,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,మామిడిపల్లి మాజీ సర్పంచ్ కవితశ్రీనివాస్,వీర్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి,సత్య సత్యనారాయణ,వెంకటేశ్వర్ రెడ్డి సంగయ్య గౌడ్,వార్డు మెంబెర్స్ సమీరాఆశ్రఫ్,ప్రభు,ఆలూరి శ్రీపాల్ రెడ్డి, శ్రీకాంత్, ఉషా మహేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, అనిత అశోక్, మమత కిరణ్ గౌడ్,మరియు గ్రామ పెద్దలు, ఆర్గనైసర్స్, యువ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, మార్చ్ 09 (ప్రజాజ్యోతి)**: మియాపూర్ సర్కిల్ ప్రధాన కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డీసీ శశిరేఖ, అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని సమీక్షా సమావేశం జరిపిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... పలు కాలనీ వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకొని అత్యవసర పనుల పై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని,ప్రజలకు జవాబుదారీతనంగా ఉండలని,ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో అధికారులు ఉండలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పలు కాలనీల నుండి కాలనీ వాసులు వచ్చి నేరుగా ప్రజావాణి లో వారి సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినది. కొన్ని కాలనీలలో రోడ్లు, డ్రైనేజి, వంటి సమస్యలను వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నారు అని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమగ్ర , సంతులిత అభివృద్ధి లో భాగంగా ప్రతి డివిజన్ల లో మౌళికవసతుల కల్పన కొరకై ప్రతి డివిజన్ లో అవసరమైన ప్రతిపాదనలు తీసుకోవడం జరిగినది అని,పనులు త్వరిత గతిన చేపట్టాలని, అత్యవసర పనుల ను గుర్తించి,ప్రథమ ప్రాధాన్యత గా పనులు గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేసిన పిఏసి చైర్మన్ గాంధీ అదేవిధంగా అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని,అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతి పై సమీక్షా జరపడం జరిగినది. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, కాలనీ వాసులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, ప్రజలకు అందుబాటులో ఉండలాని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ శ్రీ దేవి, ఏఈ ప్రశాంత్, ఏఈ ప్రతాప్, ఏ ఈ ప్రశాంత్, మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,నాయకులు రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అక్బర్ ఖాన్, పోషయ్య, తిరుపతి,నరేందర్ బల్లా, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

**-పెండింగ్ లో ఉన్న ఫైలు వెంటనే క్లియర్ చేయాలి**

**--రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రా రెడ్డి**

**శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి**

**తహసిల్దార్ కార్యాలయానికి వేస్తున్న పెయింటింగ్ పనులను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి**



**రాజేంద్రనగర్, మార్చి 09 (ప్రజా జ్యోతి)** ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి పేర్కొన్నారు.

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, తహసిల్దార్ కార్యాలయానికి వేస్తున్న పెయింటింగ్ పనులను జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం జిపిఓలతో మాట్లాడుతూ ప్రభుత్వం జిపి వాళ్ళ నిర్మించినందుకు తగిన న్యాయం చేయాలన్నారు. కార్యాలయం పరిశుభ్రతలో మీది కీలకపాత్ర ఉండాలన్నారు. తహసీల్దారు కార్యాలయంలోని ప్రతి రూమును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 99 ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 16వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాలు పారిశుధ్యం, పెండింగ్ క్లియరెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్డిఓ కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయాలు ఈ కార్యాలయాల్లో పెయింటింగ్ అవసరమున్న కార్యాలయాలకు ప్రత్యేకంగా వైట్ పెయింటింగ్ వేయించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న పెయింటింగ్ పనులను పరిశీలించడం జరిగిందన్నారు. కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం టాయిలెట్స్ ఏర్పాటు చేయడం, ప్రభుత్వ రేసింగ్ లోగోను కార్యాలయం బయట ఏర్పాటు చేయడం జరుగుతుంది. తహసిల్దార్ కార్యాలయం అంటే ఒక మోడల్ గా ఉండాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో 27 మండలాలు ఐదు డివిజన్లు ఉన్నాయని, అవసరం ఉన్న కార్యాలయాలకు కలెక్టర్ నిధుల నుండి ఫండ్ కూడా విడుదల చేయడం జరుగుతుందన్నారు. శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో నీటి కొరత కూడా ఉందని తెలిపారని, దాన్ని నివారించేందుకు నూతన బోరు కూడా వేయడం జరుగుతుందన్నారు. రికార్డు రూమ్ లో కూడా నీటుగా ఉంచుకోవాలని, కార్యాలయంలో రోజువారీగా పారిశుధ్యం పై దృష్టి పెట్టి క్లీన్ గా ఉండేందుకు వర్కర్స్ ను పెట్టుకోవాలన్నారు. వైట్ పెయింటింగ్ వేయడంలో శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని మోడల్ గా తీసుకుని పనులు మొదలు పెట్టామని, రాజేంద్రనగర్ డివిజన్లో ఉన్న గండిపేట, శేర్లింగంపల్లి తహసిల్దార్ కార్యాలయాలకు కూడా నూతన రంగులు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి, శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కృష్ణ, మహిపాల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాగు.. రైతులకు లాభదాయకం

**-మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్**

**-నానో ఎరువులతో దిగుబడులు పెంచుకోండి**

**-రైతులకు శాస్త్రవేత్తల సూచనలు**

**-రైతులకు సాగు పద్ధతులపై అవగాహన**




**చేవెళ్ల మార్చి 09(ప్రజా జ్యోతి):** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తే పంటల ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంట గౌడ్ తెలిపారు. సోమవారం చేవెళ్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తే పంటల ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సాగు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని వారు సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకృష్ణ మాట్లాడుతూ.. పండ్లు, పూలు, కూరగాయ పంటల సాగులో అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. పంటల సాగులో శాస్త్రీయ విధానాలను పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులకు పంటల సంరక్షణ, ఎరువుల వినియోగం, తెగుళ్ల నియంత్రణపై పలు సూచనలు అందించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ దిలీప్ నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా, నానో డి.ఏ.పీ. వంటి ఎరువులను సరైన మోతాదులో పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుదల మెరుగుపడటంతో పాటు ఎరువుల ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. పర్యావరణానికి హాని లేకుండా పంటల ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు. చేవెళ్ల ఏడీఏ మాట్లాడుతూ.. చిరుధాన్యాల సాగులో రైతులు తీసుకోవాల్సిన సంరక్షణ చర్యలను వివరించారు. రైతులు పంటల వైవిధ్యాన్ని పెంచుతూ చిరుధాన్యాల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ హెచ్‌టీపీత్తి (హెర్బిసైడ్ టోలరెంట్ పత్తి) సాగు వల్ల కలిగే ప్రతికూలతలను రైతులకు వివరించారు. హెచ్‌టీపీత్తి విత్తనాలను ఉపయోగించడం వల్ల గ్లైఫోసేట్ అనే కలుపు మందు వినియోగం పెరిగి పర్యావరణం కలుషితం కావడంతో పాటు జీవ వైవిధ్యం దెబ్బతింటుందని తెలిపారు. ఇతర పత్తి హైబ్రిడ్ విత్తనాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాము గౌడ్, ఏఈఓలు బాల కోటేశ్వరరావు, రమ్య, ప్రతిభ, మౌనిక, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ

# గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**- చౌదరి గూడ సర్పంచ్ మల్లలం లక్ష్మిలింగం**

**- చౌదర్ గూడలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మీలింగం**

**రాజేంద్రనగర్,మార్చి 09 (ప్రజా జ్యోతి)** గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని చౌదర్ గూడా గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మి లింగం అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదరి గూడ గ్రామంలో సోమవారం వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా నూతన పైపులైన్లను వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామంలో మిగిలి ఉన్న పనులన్నీటిని అంచలంచలుగా అభివృద్ధి చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, చౌదరి గూడ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ ఫిరాయించిన ప్రజాప్రతినిధికి ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు

**- మహిళా దినోత్సవ ఫ్లెక్సీల తొలగింపుపై బీఆర్ఎస్ సీనియర్ నేత బొబ్బ నవతారెడ్డి ధ్వజం.**

**- ప్రజా సమస్యల కంటే.. విపక్షాలపై కక్షసాధింపుపైనే ప్రజాప్రతినిధికి మక్కువ ఎక్కువ.**

**- మహిళా అధికారుల సమక్షంలోనే మహిళా నాయకురాళ్ల అరెస్టులు సిగ్గుచేటు!**

**శేరిలింగంపల్లి,మార్చ్ 09 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి, నైతికంగా దిగజారి పార్టీ ఫిరాయించిన ప్రజాప్రతినిధి అరాచకాలు శృతి మించుతున్నాయని బి ఆర్ ఎస్ శేరిలింగంపల్లి నాయకులతో కలిసి బొబ్బ నవత రెడ్డ్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాప్రతినిధి కక్షసాధింపు చర్యలకు జీహెచ్ఎంసీ, పోలీస్ అధికారులు వంతపాడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన పరిణామాలపై వారు పత్రిక ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ఫ్లెక్సీలను రాజకీయ కక్షతో తొలగించడం దారుణం అన్నారు. కనీసం మహిళా దినోత్సవం ముగిసేవరకైనా ఉంచాలని ప్రాధేయపడినా వినకుండా, అధికార పార్టీ కనుసన్నల్లో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారంపై లేని శ్రద్ధ, ఫ్లెక్సీలు పీకించడం మీద ఉండటం అధికారుల అహంకారానికి నిదర్శనం.

**ప్రజావాణి రోజునే ప్రజాస్వామ్య ఖూనీ**

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి వస్తే, అధికారులు వారికి అందుబాటులో ఉండాల్సింది పోయి.. అధికార పార్టీ కి భజన చేస్తూ గంటల తరబడి సమీక్షల పేరుతో కాలక్షేపం చేశారు. ఈ అన్యాయంపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన మమ్మల్ని కనీసం లోపలికి రానివ్వకుండా పోలీసులను ఉసిగొల్పి దౌర్జన్యంగా అరెస్టు చేయించడం సిగ్గుచేటు.. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన గారు ఇద్దరూ బాధ్యతాయుతమైన మహిళా అధికారులే. తమ కళ్లముందే తోటి మహిళా నాయకురాళ్లపై పోలీసులు తోపులాటలకు దిగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి నైతికతకే వదిలేస్తున్నాం. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కడం అధికారులకు శ్రేయస్కరం కాదు. అదే విధంగా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన ఎమ్మెల్యే గాంధీకి, ఆయన అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరని బొబ్బ నవతారెడ్డి స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమశీ లో బొబ్బ నవత రెడ్డి తో పాటు కలిడింది రోజా,రాయల కార్తీక్,పొట్ట నరేందర్ యాదవ్,పర్నంది శ్రీకాంత్,పర్నంది శ్రీకాంత్,సంగా రెడ్డి,సంతోష్ రెడ్డి,శరీనా మొదలగు వారు పోలీస్ లు అరెస్ట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌస్,ప్రకాశ్,ప్రమోద్,మల్లరెడ్డి,అల్లావుద్దీన్,రాజు బి ఆర్ వి ఎస్, మజీద్,చందర్ రావు,అనంత రెడ్డి,గణేష్ రెడ్డి,జనార్ధన్ గౌడ్,నగేష్ రెడ్డి,చందు,రాజశేఖర్,జెస్వంత్,గౌతమ్,జీతయ్య,శభనా,సునీత,మొదలగు మహిళలు,కార్యకర్తలు 200 మంది పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక--మానసిక వికాసం

**- ప్రముఖ యాంకర్ బిత్తిరి సత్తి**

**- చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం అవసరం**

**- కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి**

**- పామెనలో సంస్కృతి స్కూల్‌లో ముగిసిన క్రీడలు**





**చేవెళ్ల మార్చి 09 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖ నటుడు, యాంకర్ బిత్తిరి సత్తి అన్నారు. న్యూ ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెనలో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగి ముగిశాయి. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిత్తిరి సత్తి, పామెన కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం ముఖ్య అతిథులను పాఠశాల కరస్పాండెంట్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. పోటీలలో వివిధ క్రీడా విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ రెహానా, సుకన్య, కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, డైరెక్టర్లు గాలయ్య, సుజాత, రఘునాథ్ రెడ్డి, నరసింహ గౌడ్, మహేందర్ రెడ్డి, నిరంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 5కే రన్

**- ఆరోగ్య చైతన్యం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం**

**- విద్యార్థులు, అధికారులు పాల్గొని విజయవంతం చేసిన రన్**

**మొయినాబాద్: మార్చి 09 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం 5కే రన్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడం, పట్టణ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరై రన్‌కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌లో చిలుకూరు గురుకుల పాఠశాల విద్యార్థులు, యువత, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారు పట్టణ వీధుల గుండా పరుగెత్తుతూ ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాలు పట్టణాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఆమె పేర్కొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పట్టణ వాతావరణాన్ని నిర్మించేందుకు మున్సిపాలిటీ కృషి చేస్తోందన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి వ్యాయామం ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచుతాయని చెప్పారు. అనంతరం అధికారులు చిలుకూరు నర్సరీని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన కాంపోస్టు తయారీ బెడ్లను పరిశీలించారు. సేంద్రియ వ్యర్థాలను సక్రమంగా వినియోగించి కాంపోస్టు తయారీ చేపట్టడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు కృష్ణ, పదవ వార్డు కౌన్సిలర్ అశోక్ విజయలక్ష్మి, డిప్యూటీ ఇంజనీర్ చిరంజీవి, వార్డ్ ఆఫీసర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గణేష్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది,




# అజీజ్ నగర్ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**- రూ.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ చేతుల మీదుగా ముహూర్తం**



**మొయినాబాద్ : మార్చి 09 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజిత్ నగర్ ఎస్సీ కాలనీలో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఆదివారం మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ శంకుస్థాపన చేశారు. కాలనీలో రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ సోనియా దర్శన్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి అభివృద్ధి పనులు దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ కౌన్సిలర్ మంచే శంకరయ్య, 6వ వార్డ్ కౌన్సిలర్ ముంజగళ్ళ మాణిక్యం, స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు మరియు యువకులు పాల్గొన్నారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినందుకు స్థానిక ప్రజలు మున్సిపల్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల హామీ నిలబెట్టుకున్న యెన్కెపల్లి 9 వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్

**-ఆడపిల్లల పెళ్లికి అండగా రూ.31,000 చెక్ అందజేత**

**- కల్యాణ లక్ష్మి పథకంతో కుటుంబాలకు ఆర్థిక సహాయం**



**మొయినాబాద్ మార్చ్ 09 (ప్రజా జ్యోతి)** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి 9వ వార్డు కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు. ప్రతి ఆడపిల్ల పెళ్లికి కల్యాణ లక్ష్మి పథకం కింద రూ. 31,000 రూపాయలు అందజేస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ రోజు మొదటి చెక్‌ను అందజేశారు. యెన్కెపల్లి గ్రామానికి చెందిన గోద బాలమణి వెంకటేష్ యాదవ్ దంపతుల కూతురు శ్రావణి వివాహానికి రూ. 31,000 రూపాయల చెక్‌ను కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన వార్డులోని అర్హులైన ప్రతి ఆడపిల్ల పెళ్లికి సహాయం చేస్తూ అండగా నిలుస్తానని తెలిపారు. సమాజంలో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆడపిల్లల వివాహం ఒక పెద్ద బాధ్యతగా మారుతున్న నేపథ్యంలో ఈ పథకం ద్వారా కొంత ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం తన కర్తవ్యమని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొని కౌన్సిలర్‌ను అభినందించారు.

# ఏసీబీకి పట్టుబడ్డ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు

**ప్రమోద్ గౌడ్ జటావత్ బాబు నాయక్**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు ఎస్సైలు (ప్రమోద్ గౌడ్, జటావత్ బాబు నాయక్) రూ. లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. సైబర్ కేసులో నిందితుడికి అనుకూలంగా వ్యవహరించేందుకు వీరు లంచం డిమాండ్ చేశారు. వీరిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశారు. అనంతరం ట్యుడిషనల్ రిమాండ్ కోసం నాంపల్లిలోని అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరుస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు

## దుండిగల్‌లో ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణం జాతర మహోత్సవం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 9(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ బేలిజ మేడల్లమ్మ వారి సమేత మల్లికార్జున స్వామి వారి కల్యాణం జాతర మహోత్సవం ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులుజెక్కుల మల్లేష్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగాడీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ మరియునియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , ముత్యం రెడ్డి,కావాలి గణేష్,బొట్ల విజయ్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పరశురాం గౌడ్, ధర్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి శిక్షణ దోహదపడాలి

### ఎంపీడీవో రాధారాణి

### రెండవ బ్యాచ్ వార్డ్ సభ్యులకు శిక్షణ అవగాహన



**యాచారం, మార్చి 09 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లోని వార్డుల్లో ప్రజా సమస్యల పరిష్కరించేందుకు శిక్షణ అవగాహన ఉపయుక్తంగా ఉండాలని ఎంపీడీవో రాధారాణి చెప్పారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ అవగాహనలో భాగంగా రెండో బ్యాచ్ వార్డు సభ్యులకు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో శిక్షణ అవగాహన నిర్వహించారు. వార్డు సభ్యుల బాధ్యతలు, వార్డుల అభివృద్ధి, పంచాయతీరాజ్ చట్టం, నిధుల వినియోగం, సంక్షేమ పథకాలు, పరిశుభ్రత, తాగునీరు ఇతర అంశాలపై వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. వార్డుల్లోను, గ్రామాభివృద్ధిలోనూ, వార్డు సభ్యుల పాత్ర కీలకమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూనే ప్రజా సమస్యలపై దృష్టి సారించి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రాధాన్యతను అనుసరించి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. సర్పంచులు ఉప సర్పంచుల సమన్వయంతో గ్రామాలు అభివృద్ధి చెందేలా ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## షాబాద్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పార్వతి భాస్కర్

**చేవెళ్ల మార్చి 09 (ప్రజా జ్యోతి):**చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పార్వతి భాస్కర్ ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పానుగంటి సురేందర్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తరించి యువతను చైతన్యపరచాలని కోరారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ... మండల జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షునికి సహకరించిన మండల అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాపై గ్రామస్థుల ఆందోళన

### పెద్ద మంగళారం రెవెన్యూ పరిధిలో 367 సర్వే నంబర్ భూమి ఆక్రమణ ఆరోపణలు అడ్డుకున్న గ్రామస్తులకు బఫర్ ఆఫర్ -- పల్లె ప్రకృతి వనం మొక్కలు నరికివేత

**మొయినాబాద్: మార్చి 09 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం రెవెన్యూ పరిధిలో ఉన్న 367 సర్వే నంబర్ ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ భూమి ప్రభుత్వానికి చెందినదిగా ఉండగా కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని పనులు చేపడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు అక్కడికి చేరుకొని పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారితో వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తులు అడ్డుకోవడంతో వారికి బఫర్ ఆఫర్ ఇస్తామని చెప్పి ఒప్పించే ప్రయత్నం చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం పరిధిలో ఉన్న మొక్కలను కూడా కొంతమంది నరికివేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం నాటిన మొక్కలను ధ్వంసం చేయడం దురదృష్టకరమని వారు అన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖలు వెంటనే స్పందించి 367 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని పరిశీలించి అక్రమ కబ్జాలను తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పల్లె ప్రకృతి వనం మొక్కలను నరికివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూమి మరియు పర్యావరణాన్ని కాపాడాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల అల్లకల్లోలం

-అడిగింది ఇచ్చుకో -- కట్టడం చేపట్టుకో' అంటూ వ్యవహారం?

-ప్రభుత్వ ఆదాయానికి గండి -- 111 జీవో పేరుకేనా?

-పెద్దంబావిగా జెసిబి సహాయంతో సెల్లార్ తవ్వకం







**మొయినాబాద్: మార్చ్ 09 ( ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా వందల సంఖ్యలో భవనాలు నిర్మాణం పొందుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు కళ్లుమూసుకుని కూర్చున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. “అడిగింది ఇచ్చుకో -- అక్రమ నిర్మాణం చేపట్టుకో” అనే విధంగా వ్యవహారం సాగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా 111 జీవో అమల్లో ఉన్న ప్రాంతాల్లోనూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని సమాచారం. పర్యావరణ పరిరక్షణ కోసం అమలు చేస్తున్న 111 జీవో కేవలం కాగితాలకే పరిమితమైందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరగడం వల్ల ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ నష్టపోతోందని నిపుణులు చెబుతున్నారు. డ్రైనేజీ సౌకర్యం లేకుండా, కనీస మౌలిక వసతులు లేకుండా అనేక భవనాలు నిర్మించబడుతున్నాయి. ఫలితంగా వర్షాకాలంలో నీటిముంపు సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. పట్టణ ప్రణాళిక నిబంధనలు పూర్తిగా విస్మరించబడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పారదర్శకతతో అనుమతుల ప్రక్రియ నిర్వహించి, మున్సిపాలిటీ పరిధిలో క్రమబద్ధమైన అభివృద్ధి జరగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### -సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర గొప్పది

### -బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నరసింహారాజు

**బాలానగర్, మార్చి 09 (ప్రజా జ్యోతి) :**అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్లలో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మహిళా సాధికారత, భద్రత, సమాజంలో మహిళల పాత్రను గుర్తిస్తూ బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మహిళా పోలీస్ అధికారులను బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో మహిళల పోలీసుల కృషిని, తెగింపును, నాయకత్వ లక్షణాలను, సమాజ రక్షణలో వారి నిబద్ధతను సామర్థ్యాన్ని అభినందిస్తూ ప్రశంసలు అందించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నర్సింహా రాజు మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావడం ఆనందదాయకమని తెలిపారు. మహిళలు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ సరితా రెడ్డి, సిబ్బంది శ్వేత, స్వాతి, నావనీత, అంజలి, మాధవి, అరుణ, శ్రీదేవి, చంద్రకళ, జీఎంఆర్ మహిళా సిబ్బంది ఆనందంగా పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.



# బస్సులు తక్కువ అయిపోయాయి బస్టాండులు కరువైపోయాయి

**-జేబీఐటీ కళాశాల ఎదుట బస్‌స్టాప్ లేక విద్యార్థుల ఇబ్బందులు**

**- మొయినాబాద్ మున్సిపాలిటీలో ఏ ఒక్కచోట కూడా బస్ స్టాప్ లేదు**





**మొయినాబాద్, మార్చ్ 09 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలో ప్రజా రవాణా వ్యవస్థ రోజురోజుకూ క్షీణిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జేబీఐటీ కళాశాల ఎదుట బస్‌స్టాప్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ వెయ్యికి పైగా విద్యార్థులు కళాశాలకు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, అక్కడ కనీసం బస్టాండు లేక ఎండలోనూ, వర్షంలోనూ నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. (జేబీఐటీ) రాష్ట్రంలో పేరొందిన ఇంజినీరింగ్ విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. లక్షల రూపాయల ఫీజులు చెల్లిస్తూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కనీస రవాణా సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలేజీ పరిసర ప్రాంతంలో షెడ్డు ఏర్పాటు చేయడం, కూర్చునే సీట్లు కల్పించడం వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా లేవని వారు అంటున్నారు. ఇదే కాకుండా బస్సుల సంఖ్య కూడా తక్కువగా ఉండటంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని విద్యార్థులు చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్ సమయంలో బస్సులు రద్దీగా నడుస్తుండటంతో చాలా మంది ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోంది. మహిళా విద్యార్థుల భద్రతపైనా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా రవాణా బాధ్యత వహిస్తున్న అధికారులు తక్షణమే స్పందించి జేబీఐటీ కళాశాల ఎదుట శాశ్వత బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైన చోట అదనపు బస్సులు నడిపి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

## అల్వాల్ సఖి కేంద్రంలో వికలాంగులకు ఉచిత వాహనాల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత**



**అల్వాల్ మార్చ్09 (ప్రజా జ్యోతి)** వికలాంగుల స్వావలంబనకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అల్వాల్‌లోని సఖి కేంద్రంలో వికలాంగులకు ఉచిత వాహనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వికలాంగుల సహకార సంస్థ మరియు మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా హాజరై, వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న బ్యాటరీ సైకిళ్లు, బ్యాటరీ వీల్‌చైర్లు, మోటార్ వాహనాలను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. 2025 సంవత్సరంలో ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వికలాంగులకు ఈ రోజు వాహనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ వికలాంగుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వికలాంగులు సమాజంలో స్వతంత్రంగా జీవించేందుకు మరియు తమ రోజువారీ పనులను సులభంగా నిర్వహించుకునేందుకు బ్యాటరీ సైకిళ్లు, వీల్‌చైర్లు, మోటార్ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ వాహనాలను పూర్తిగా ఉచితంగా అందజేసిందని అధికారులు తెలిపారు. వాహనాలతో పాటు రిజిస్ట్రేషన్, హెల్మెట్, ఒక లీటర్ పెట్రోల్ వంటి సౌకర్యాలను కూడా కల్పించినట్లు చెప్పారు. దీంతో లబ్ధిదారులు వెంటనే వాహనాలను ఉపయోగించుకునే అవకాశం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో (=ఋా), ఎంఆర్వో (వీ=ా), వికలాంగుల జిల్లా శాఖ అధికారి శారద, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వికలాంగుల సంఘాల నాయకులు కూడా హాజరయ్యారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్, టీవీవీహెచ్ఎస్ అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, జి. శ్రీలత తదితర నాయకులు పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఉచితంగా వాహనాలు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాల ద్వారా తమ రోజువారీ జీవితం మరింత సులభం అవుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.


# ఇసుక అక్రమాలు చిత్రీకరించగా.. రిపోర్టర్‌పై దాడి

**- కలెక్టరేట్‌లో ఫిర్యాదు**

**చేవెళ్ల, మార్చి 09(ప్రజా జ్యోతి):** ఇసుక మాఫియా అక్రమాలను ఫోటోలు తీసినందుకు తనపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రిపోర్టర్ నారేగూడెం నరేందర్ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. షాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన ఇసుక మాఫియా దళారి సయ్యద్ అజీమ్ తనపై దాడికి తెగబడ్డాడని నరేందర్ ఆరోపించారు. అక్రమంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలపై ఫోటోలు తీస్తుండగా తనను అడ్డగించి దాడి చేశారని తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. షాబాద్ మండలంలో ఇసుక, మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీసు, రెవెన్యూ అధికారుల అండతోనే ఇసుక మాఫియా రెచ్చిపోతోందని ఆరోపించారు. మాఫియా ఇచ్చే మామూళ్లకు లొంగిపోయి అధికారులు అక్రమార్కులను కాపాడుతున్నారని మండిపడ్డారు. తనపై దాడి చేసిన సయ్యద్ అజీమ్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా ఇసుక, మట్టి తరలింపులను అరికట్టాలని నరేందర్ డిమాండ్ చేశారు.



## జర్నలిస్టుపై దాడి.. ముగ్గురిపై ఎస్సీ--ఎస్టీ కేసు





**చేవెళ్ల మార్చి 9(ప్రజా జ్యోతి):** అక్రమ మైనింగ్‌ను ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై పోలీసులు ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటన గత నెల 25 న షాబాద్ మండలంలోని మిద్దెంగూడెం రెవెన్యూ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మిద్దెంగూడెం రెవెన్యూ పరిధిలోని 1589 ప్రభుత్వ భూమిలో గ్రామ మాజీ సర్పంచ్ భర్త సుదర్శన్ అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ అక్రమాలను చిత్రీకరించేందుకు జర్నలిస్టు శేఖర్ మరో రిపోర్టర్‌తో కలిసి అక్కడికి వెళ్లారు. తిరిగి వస్తుండగా ఆస్పల్లిగూడా గేటు వద్ద సుదర్శన్‌తో పాటు అతని అనుచరులు షాబాద్ మండల రిపోర్టర్ పొనిమోనీ రమేష్, మోంటెస్సోరి స్కూల్ ఇన్‌చార్జ్ కావలి మహేష్ కుమారులు కలిసి జర్నలిస్టు శేఖర్‌ను అడ్డగించి తీవ్ర పదజాలంతో దూషిస్తూ దాడి చేసినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. దళిత సామాజిక వర్గానికి చెందిన శేఖర్‌పై దాడి చేసిన ఘటనపై షాబాద్ సీఐ కాంతరెడ్డి, చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందని, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిస్తామని పోలీసులు తెలిపారు.

## బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు



**బోయిన్‌పల్లి, మార్చి 9. ప్రజా జ్యోతి:** న్యూ బోయిన్‌పల్లి న్యూ సిటీ కాలనీలోని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ నివాసంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ సతీమణి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్ సహకారంతో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జంపన విద్యావతి మాట్లాడుతూ, ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు సమాజానికి సేవ చేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం అని అన్నారు. మహిళల కృషిని గౌరవిస్తూ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సహకారంతో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు బహుమతులు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్**

**పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, నర్సరీ పరిశీలన**



**యాచారం, మార్చి 09 (ప్రజాజ్యోతి):** ఎండాకాలంలో మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీ, డంపింగ్ యార్డ్ ను సర్పంచ్ మస్కు అనిత శరణం, ఎంపీడీవో రాధా రాణి తో కలసి పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. పిచ్చి మొక్కలు మొక్కల పెంపకానికి అవరోధంగా ఉంటున్నాయని మొక్కలు మరింత ఏపుగా, పుష్టిగా పెరిగేలా పిచ్చి మొక్కల్ని తొలగించాలని సూచించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్తను ఎప్పటికప్పుడు డి కంపోజ్ చేయాలని దీనివలన చెత్త ఎరువుగా మారడంతో కాలుష్యాన్ని నియంత్రిస్తుందని చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో నిర్దేశించిన ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి కిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు పాల్గొన్న పన్యాల జైపాల్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** రంజాన్ పండుగ సందర్భంగా ఈ రోజు ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ ప్రాంతంలోని పలు చోట్ల వారి మిత్రబృందంతో ఖాజాపాష. మూసా మరియు ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలలో గడ్డిఅన్నారం ఏఎంసి డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి, రంజాన్ పండుగ మనకు శాంతి, సహనం, సేవాభావం మరియు సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తదితరులు నాయకులు పాల్గొన్నారు

## బంజారా కాలనీలో పాదయాత్ర... ప్రజా సమస్యలపై మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలన



**అల్వాల్ మార్చ్ 09 (ప్రజా జ్యోతి)** అల్వాల్ లోని తుర్కపల్లి బొల్లారం డివిజన్ బంజారా కాలనీ నివాసితుల అభ్యర్థన మేరకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కాలనీలో పాదయాత్ర నిర్వహించి పలు సమస్యలను పరిశీలించారు. కాలనీలోని రహదారుల పరిస్థితి, చెట్ల కొమ్మల కత్తిరింపు అవసరం, డ్రైనేజీ సమస్యలు, నీటి నిల్వ ప్రాంతాలు, స్మార్ట్ ఆక్రమణలు, పార్క్ అభివృద్ధి తదితర సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఆయనకు వివరించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాజ్ జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు. పాదయాత్ర సందర్భంగా ప్రెసిడెన్సీ అవెన్యూ కాలనీ నివాసితులు కూడా మాజీ కార్పొరేటర్‌ను కలిసి తమ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నివాసితులు జె. ఎస్. యాదవ్, ఆండ్రూ, నరసింహ, షమీమ్, మొజాం అలీ, ఆగస్టిన్, అరవింద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రెసిడెన్సీ అవెన్యూ కమిటీ సభ్యులు ప్రవీణ్, బంగారు రెడ్డి, రమేష్ నాయుడు, యూసుఫ్ భాయ్, దోరా స్వామి రెడ్డి, నరేష్, మంగీలాల్, సతీష్ తదితరులు హాజరయ్యారు.

## బంట్వారం మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షులుగా సుల్తాన్ పూర్ గ్రామ సర్పంచ్ బర్కత్ పల్లి విజయలక్ష్మి



**బంట్వారం,మార్చి 9 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షులుగా సుల్తాన్ పూర్ గ్రామ సర్పంచ్ బర్కత్ పల్లి విజయలక్ష్మిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆమె తెలిపారు, ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ,,,,, నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, అన్నారు, ఈ అవకాశం నాకు కల్పించినందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి నాతోటి సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం, వివిధ గ్రామాల సర్పంచులు ఉన్నారు.

# "రైల్వే గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి లక్ష్యం

### - సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ మార్చ్ 09 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రైల్వే గేట్ల సమస్యల నుండి విముక్తి చేసి "రైల్వే గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి"గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై వినతిపత్రాలు అందజేసి సమగ్రంగా చర్చించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గారు వివరించారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం పలు అభ్యర్థనలు చేశారు. ఎమ్మెల్యే గారు ప్రస్తావించిన ముఖ్య అంశాలు: లి మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ఆర్ యు బి లు ( రోడ్డు అండర్ బ్రిడ్జెస్) నిర్మించాలి. లి మచ్చ బొల్లారం డివిజన్‌లోని రైల్వే బజార్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే టన్నెల్ నిర్మాణం చేపట్టాలి. లి ఎల్ సి –250 బొల్లారం రైల్వే స్టేషన్ వద్ద ప్రతిపాదించిన ఆర్ ఓ బి బదులు ఆర్ యు బి నిర్మించాలని సూచించారు. లి మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ పరిసరాల్లో వర్షపు నీరు, డ్రైనేజీ సమస్యల వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. లి ఆర్‌కే పురం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే గేట్ వద్ద పాదాచారులు మరియు ప్రయాణికులు సురక్షితంగా వెళ్లేందుకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలి. లి ఇప్పటికే తుర్కపల్లి, జనప్రియ మచ్చ బొల్లారం, వాజ్‌పేయి నగర్, సఫిల్‌గూడా ప్రాంతాల్లో ఆర్ యు బి లు కోసం జరిగిన శంకుస్థాపన పనులను వేగవంతం చేయాలి. ఈ అంశాలపై స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ గారు సానుకూలంగా స్పందించి, త్వరలో సంబంధిత శాఖలతో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు కిరణ్, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, నేమురి శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, బైరు అనిల్, వెంకటేష్, నర్సింగ్ రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పెద్ద సహాయం ఉచితంగా ప్రభుత్వ పథకాల దరఖాస్తులు

### - సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో



**అల్వాల్ మార్చ్ 09 (ప్రజా జ్యోతి)** మచ్చ బొల్లారం ప్రాంతంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన వారికి ఉచితంగా దరఖాస్తు సేవలు అందిస్తున్నారు. సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్ కార్డు, ఈ–శ్రమ్ కార్డు, ఆధార్ కార్డు తదితర ముఖ్య పత్రాలకు ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. పేద ప్రజలు మరియు రోజువారీ కూలీలు సరైన సమాచారం లేక ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాంటి వారిని గుర్తించి వారికి అవసరమైన పత్రాలు సక్రమంగా సిద్ధం చేసి పూర్తిగా ఉచితంగా దరఖాస్తు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి తమ వంతు సేవ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఉన్నప్పటికీ అవగాహన లేక చాలా మంది వాటిని వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. అలాంటి అర్హులైన వ్యక్తులను గుర్తించి వారి ఇంటి వద్దకే వెళ్లి పథకాల వివరాలు తెలియజేసి, అవసరమైన దరఖాస్తులను ఉచితంగా పూర్తి చేసి అందజేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా ?ం

# ప్రజా సంక్షేమం కోసం సభ ఆమోదం

### -హైడ్రాలిక్ క్రేన్ కొనుగోలుకు ప్రతిపాదనలు
### --మున్సిపల్ అభివృద్ధి కోసం సకాలంలో పన్నులు చెల్లించాలి
### -99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సక్సెస్ దిశగా అడుగులు
### --మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజా బాల్‌రెడ్డి
### -కమిషనర్ మధుసూదన్ రెడ్డి



**తాండూరు మార్చ్ 9 ప్రజా జ్యోతి:–** తాండూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా సంక్షేమం కోసం సభ ఏకగ్రీవంగా ఆమోదించడం అభినందనీయమని తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రోజు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అనంతరం ఆమె చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్ పర్సన్ తో పాటు,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమీషనర్ మధుసూధన్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను రూ 55లక్షల ప్రతిపదనలకు సభ ఆమోదం తెలిపిందన్నారు.

మున్సిపల్ తొలి సాధనా సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. సభలో ప్రవేశపెట్టిన 13 అంశాలకు కౌన్సిల్ సభ్యులు రాజకీయాలకు అతీతంగా ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. తాండూర్ మున్సిపల్ పరిధిలో సుమారు 78 వీధి దీపాలు ఏర్పాటు చేసేయడం కోసం అధిక సమయం వృధా అవుతుందని గుర్తు చేశారు దీంతో తకోసమేములోనే వీధిదీపాల ఏర్పాటు కోసం ప్రణాళిక చేశామని అందుకు గాను నూతన టెక్నాలజీ ని ఉపయోగించడం కోసం రూ 55 లక్షల రూపాయలతో హైడ్రాలిక్ క్రేన్ కొనుగోలుకు ప్రతిపాదనలు చేశామని చెప్పారు. అదేవిదంగా జెసిబి మరమ్మత్తులు, విడిభాగాల కొనుగోలు కోసం రూ. 4 లక్షల 86 వేల నిధులు అవసరమని చెప్పారు. మున్సిపల్ కార్యాలయంలో ని స్క్రాప్ సామాగ్రిని బహిరంగ వేలం నిర్వహించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారని చెప్పారు. తాండూరు మున్సిపల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం పట్టణ ప్రజలు సకలంలో ఆస్తి పన్నులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్ రామ కృష్ణ,తదితరులు ఉన్నారు.

# తాండూరు పట్టణ అభివృద్ధికి అందరి ఆమోదం

**-ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ సాధారణ సమావేశం**
**-వేసవి దాహార్తికి 55 లక్షల నిధులకు ఆమోదం**
**-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
**-మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి**





**తాండూరు మార్చ్ 9 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ తొలి సాధారణ సమావేశం ప్రశాంతంగా జరిగింది. సోమవారం రోజు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందుగానే బిజెపి కౌన్సిలర్లచే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చేయించారు. అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో మహిళ కౌన్సిలరులు,ఆర్పిలు,వార్డు ఆఫీసర్లకు,మున్సిపల్ సిబ్బందిని సన్మానించిన ఎమ్మెల్యే బీఎంఆర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా 36 వార్డులు కూడా అభివృద్ధి చేయాలన్నది ముందున్న లక్ష్యం అని సూచించారు. ఎవరు కూడా రాజకీయాలను ముందుకు తీసుకురావద్దని సూచించారు.అభివృద్ధి కోసం ఎన్ని నిధులైనతీసుకువస్తానని సామరస్యంగా ప్రజల సమ స్యలను పరిష్కరించడం కోసం మాత్రమే ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సూచిం చారు. తాండూర్ మున్సిపల్ లో మంచినీటి సమస్య పరిష్కారం కోసం రూ 60 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేయడం జరిగిందని చెప్పారు. అభివృద్ధిని పక్కకు పెట్టి రాజకీయ రాద్ధాంతం చేయడం తనకు తగదని సూచించారు. తాను అందరివాడిని ఏ సమస్య తీసుకొచ్చిన పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని కౌన్సిలర్లకు భరోసా కల్పించారు. ప్రజలకు ఏ మాట ఇచ్చారో ఆ మాట నెరవేర్చడం కోసమే పని చేయా లని కోరారు. ఈ సమావే శంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, పలు విభాగాలకు చెందిన అధికారులు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళాలకు షెడ్యూల్డ్ కులాల నేషనల్ హాబ్ స్కీమ్స్ పైన అవగాహన కార్యక్రమం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చి 9:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నేషనల్ ఎస్సీ ఎస్టీ హబ్ స్కీమ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇండస్ట్రీస్ ప్రమోటింగ్ ఆఫీసర్ నారపాక ప్రవీణ్ కుమార్,రూపీ సంస్థ చైర్మన్ వేముల కృష్ణ మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే పథకాలు ప్రతి మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని నిన్న వర్గాలలో ఉన్న యువత మరియు మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రావాలని మహిళా సంఘాల సభ్యులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈడీసీ మేనేజర్ ఆకుల వెంకట్,అసిస్టెంట్ మేనేజర్ దీక్షిత,ఏపీఎం బాలకృష్ణ,ఏఈఓ విశ్వనాథ్ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**- యాలాలలోని రాస్నం గ్రామంలో విషాద ఘటన**



**యాలాల : (మార్చ్ 09) ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటికి నీళు పడుతుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగిలి మక్తా శశికళ (34)మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని రాస్నం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటికి నీళ్లు పడుతుండగా అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయింది. వెంటనే స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలి భర్త మంజునాథ్ ఫిర్యాదు మేరకు యాలాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ విట్టల్ తెలిపారు. విద్యుత్ సంబంధిత పనులు చేసేటప్పుడు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ విట్టల్ సూచించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## ఉపాధి హామీ పనులలో పలు మార్పులు

**-ఫేస్ క్యాప్చర్ చేస్తేనే పనులకు అనుమతి**
**-నాలుగు గంటల అనంతరం మరోసారి ఫొటో దిగాల్సిందే**

**తాండూరు మార్చ్ 9 ప్రజా జ్యోతి :–** జాతీయ ఉపాధి హామీ కూలీలకు పేస్ క్యాప్చర్ ద్వారా పని చేసే ఉపాధి కూలి ఫోటో దిగాల్సిందే అనే నిబంధన పెట్టారు. తాండూరు మండలం సిరిగిరి పేట్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తు చేసుకున్న కూలీలకు ముందుగానే నిర్ణయించిన ప్రకారం ఓ ప్రత్యేక యాప్ ద్వారా పేర్లను నమోదు చేయడంతో పాటు ఆ కార్మికుడి ఫోటో తీసి అప్లోడ్ చేస్తేనే కూలికి వెళ్లాలని ఆ గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ ఆఫీసర్ దస్తప్ప వివరించారు. గ్రామంలో మొత్తము కూలీల సంఖ్య 160 మందికి అవకాశం కల్పించడంతో ఒక్కొక్కరికి సుమారు ఐదు నిమిషాల వరకు సమయం తీసుకుంటున్నట్లు క్షేత్రస్థాయి అధికారి దస్తప్ప చెప్పారు. ఫోటో క్యాప్చర్ కాకపోతే కూలికి వెళ్ళిన డబ్బులు రావని చెప్పారు. ఇదివరకు మాస్టర్లు చేతిరాతతో రాసేదని ప్రస్తుతం సెల్ఫోన్ ద్వారా ఓ ప్రత్యేకమైన యాప్ లో మాత్రమే నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం గ్రామ శివారులోని చెరువులో పూడికతీత పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.



## వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా పోటీలు



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 9 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మహిళల కోసం వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల అధికారి శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు రంగోలి, క్యారమ్స్, చెస్, లెమన్ స్పూన్ రేస్ మ్యూజికల్ చైర్ వంటి పోటీలను నిర్వహించారు. జిల్లాలోని అనేక మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో విజేతలైన మహిళలకు రేపు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం, సామూహిక స్ఫూర్తి పెంపొందించేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.


## హెచ్‌పివి వ్యాక్సినేషన్ ఐఈసీ మెటీరియల్ ఆవిష్కరణ




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 9( ప్రజా జ్యోతి):** జిల్లాలో ఎనిమిదో తేదీ నుండి ప్రారంభమైన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సంబంధించి ఐఈసీ మెటీరియల్‌ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ , అడిషనల్ కలెక్టర్ రాజేశ్వరి , జెడ్పీ సీఈవో సుధీర్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ కు గణ సన్మానం

**-శుభాకాంక్షలు చెప్పిన పలువురు అభిమానులు**



**తాండూరు మార్చ్ 9 ప్రజా జ్యోతి :–** తాండూర్ పురపాలక సంఘం నూతన చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డిని తాండూర్ పట్టణం కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ నిర్వాహకులు గంజిపల్లి ప్రశాంత్, సతీష్‌లు సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. తాండూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న చైర్పర్సన్ అందరికీ ఆదర్శమని గుర్తు చేశారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చైర్పర్సన్ ను సన్మానించడం కూడ గర్వంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్పిలు, మహిళా ప్రతినిధులు ఉన్నారు.



# మోమిన్‌పేట్‌లో మైనర్ బాలికపై అఘాయిత్యం

## -- పోలీసుల వేగవంతమైన చర్యలు



**మోమిన్‌పేట్ మార్చి 9 (ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మోమిన్‌పేట్ మండల పరిధిలో నివసించే ఒక మైనర్ బాలిక (7వ తరగతి విద్యార్థిని) గత సంవత్సరం దీపావళి సెలవుల సమయంలో హాస్టల్ నుండి ఇంటికి వచ్చి అప్పటి నుంచి ఇంటి వద్దే ఉంటోంది. ఇటీవల ఆమె అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆమె గర్భవతి అయినట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు విచారణ చేయగా, వారి నివాసానికి సమీపంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న వ్యక్తి బాలికను మోసం చేసి ఆమెపై అనుచితంగా ప్రవర్తించినట్లు తెలిసింది. ఈ మేరకు మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు ఉద్దల మాణిక్యం (25), సైదలిపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అని పోలీసులు గుర్తించారు. వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీమతి స్నేహా మెహ్రా ఐపీఎస్, డీఎస్పీ ఎన్. శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకట్ మరియు వారి సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి 09-03-2026 న నిందితుడిని పట్టుకొని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని గౌరవనీయ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా సీఐ జి. వెంకట్ మాట్లాడుతూ, మైనర్ బాలికల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలు హాస్టల్స్ లేదా పాఠశాలలకు వెళ్లే సందర్భాల్లో వారి రాకపోకలపై తగిన పర్యవేక్షణ అవసరమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. అలాగే పిల్లలపై జరిగే అన్యాయాల విషయంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

# పొలంలో కరెంట్ షాక్‌తో రైతు మృతి



**పరిగి, మార్చి 10 (ప్రజాజ్యోతి):** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టమ్మ గుడి తండాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామాని కి చెందిన కేతావత్ మోహన్ (44) అనే రైతు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. సమాచారం ప్రకారం, కిష్టమ్మ గుడి తండా గ్రామానికి చెందిన కేతావత్ రేణుక భర్త మోహన్ (44) వృత్తిరీత్యా వ్యవసా యం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం (09-03-2026) తన పొలంలో ట్రాక్టర్‌తో కరిగడా పనులు చేస్తుండగా, పొలంలోని వరంపక్కన ఉన్న విద్యుత్ స్తంభం నుండి బోర్ మోటార్‌కు వెళ్లే కరెంట్ వైరు తెగి నేలపై పడిపోయి ఉంది. ఈ విషయం గమనించిన మోహన్ ఆ వైర్‌ను పొలంలో నుండి పైకి తీసే ప్రయత్నం చేయగా, వైరు కట్ అయి ఉండటంతో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. దీంతో అక్కడికక్కడే అతడు మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై మృతుడి భార్య కేతావత్ రేణుక పోలీసులకు ఫిర్యాదు చేయగా, తన భర్త మృతిపై ఎలాంటి అనుమానం లేదని పేర్కొంది. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.

# అస్బెస్టోస్ కాలనీలో అక్రమ భవన నిర్మాణం మీదనుండి లిఫ్ట్ గుంతలో పడి ఓ మహిళ మృతి

**-శోకసముద్రంలో మునిగిపోయిన మహాలక్ష్మి కుటుంబ సభ్యులు**

**-అక్రమ నిర్మాణాల వల్లే ఈ ఘటన చోటు చోటు చేసుకుంది అంటున్న స్థానికులు**

**-అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలం**



**కూకట్ పల్లి, మార్చి 09 (ప్రజా జ్యోతి) :** అక్రమ భవన నిర్మాణం లో ఓ మహిళ పనిచేస్తుండగా భవనం కిందపడి మృతి చెందిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా, నందిగామ మండలం తామరపల్లి గ్రామానికి చెందిన మహాలక్ష్మి (53) బ్రతుకుతెరువు కోసం కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఏబీవీ పురం లో నివాసముంటు భవన నిర్మాణ కార్మికురాలుగా పనిచేస్తుంది. గత కొద్ది రోజులుగా అక్రమ భవన నిర్మాణంలో పనిచేస్తూ ఉండేది. కాగా సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో భవనం మీద నుండి లిఫ్ట్ గుంతలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

**అక్రమ భవన నిర్మాణాలను నియంత్రించడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలం**

అక్రమ భవన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు నియంత్రిస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి సెట్ బ్యాక్ లు, సేఫ్టీ మెజర్మెంట్స్, జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అస్బెస్టోస్ కాలనీలో దాదాపు 120 గజాల విస్తీర్ణంలో లిఫ్ట్ సైతం నిర్మిస్తున్నారంటే అది అధికారుల అండదండలతోటేనని స్థానికులు వాపోతున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే అధికారులు సైతం హడావుడి చేస్తూ అనంతరం మీన వేషాలు వేస్తారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అధికారులు అక్రమ నిర్మాణ భవనాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మరమ్మత్తుల పేరుతో నిధుల గోల్ మాల్!

**-6,10 వ అంశాలపై అభ్యంతరాలు చెప్పినా బీఆర్ఎస్ కౌన్సిల్ కౌన్సిలర్లు**

**-జేసిబి మరమత్తుల కోసం రూ 17 లక్షల 86వేల ?**



**తాండూరు మార్చ్ 9 ప్రజా జ్యోతి :-** తాండూర్ మున్సిపల్ తొలి సాధారణ సమావేశంలో ప్రవేశ పెట్టిన 11 ప్రధాన అంశాలలో రెండు అంశాలపై బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ళ దీపా నర్సింలు ఆధ్వర్యంలో కౌన్సిలర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. తాండూర్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు రెండు అంశాలలో నిధుల ఖర్చులపై అనుమానాలు ఉన్నాయని తక్షణం వాటిపై విచారణ జరుపాల్సిందేనని తాండూర్ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డిలకు డీసెంట్ నోటీసు ఇవ్వడం జరిగిందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నర్సింలు ఒక ప్రకటనలో చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం జరిగిన సాధారణ సమావేశానికి సంబంధించిన ఎజెండాలో మొత్తం 11 అంశాలు ఉండగా, అందులో ఎజెండా అంశం నెంబర్ 6,10 అంశాలపై చర్చించాల్సిందేనని గుర్తు చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఆ అంశాలపై సరైన చర్చ జరుపాలని కోరారు. ఎజెండా అంశం 6 కు సంబందించి ఇంజనీరింగ్ విభాగానికి చెందిన మున్సిపాలిటీలోని టాటా హిటాచి (జెసిపి) యంత్రానికి సంబంధించిన వీడి భాగాలను కొనుగోలు చేయుట, అదేవిదంగా మరమ్మతుల కోసం గతంలోనే రూ 13 లక్షలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం రూ 4లక్షల 86వేల రూపాయల నిధులు అవసరమనడంలో అర్థం లేదన్నారు. ఈ రెండు అంశాలపై మరోసారి చర్చించాల్సిందేనని గుర్తు చేశారు.

# బషీరాబాద్ మండలంలో వార్డ్ సభ్యులకు శిక్షణ తరగతులు

## -ఎంపీడీవో సంపత్ కుమార్



**బషీరాబాద్ మార్చి 9 (ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండల కేంద్రంలో రైతు వేదికలో సోమవారం నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు శిక్షణ తరగతులు. ఎంపీడీవో సంపత్ కుమార్ మాట్లాడుతూ 39 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు 312 మంది సభ్యులు ఉన్నారు వీరికి ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వం-కు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది వార్డ్ సభ్యులకు శిక్షణ ఇవ్వడానికి పలు మండలాల నుండి వచ్చిన ఆఫీసర్లు చెప్పే ప్రతి మాట జాగ్రత్తగా విని మీ గ్రామాల్లో అభివృద్ధికి సర్పంచి తో సహకరించాలని సూచించడం జరిగింది. మంచినీటి సమస్య వేసవి కాలము దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య రాకుండా చూసుకోవాలి అదేవిధంగా గ్రామంలో పొడి చెత్త తడి చెత్త రోడ్ల పైన మోరిల్ల పైన వేయకుండా గ్రామానికి ఒకటి ట్రాక్టర్ ఇవ్వడం జరిగింది ట్రాక్టర్ లో వేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది గ్రామాన్ని చక్కగా చూసుకోవడమే సర్పంచి వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్ అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి బాటలు తీసుకువెళ్లాలని సూచించడం జరిగింది. మొదటిరోజు విజయవంతంగా కనిపించింది కానీ మధ్యాహ్నం భోజనం తర్వాత చాలామంది వెళ్లిపోవడం జరిగింది. మూడు క్లస్టర్ గా శిక్షణ తరగతులు ఉంటాయని చెప్పినా ఎంపీడీవో ఒకటే క్లస్టర్లో 100కు పైగా హాజరైనారు వారికి సరైన సౌకర్యం లేదని మధ్యాహ్నం కొంతమందికి భోజనము సరిపోలేదు తర్వాత ఎంపీడీవో మళ్లీ భోజనం తెప్పిచ్చి తినిపించడం జరిగింది అప్పుడు వార్డు మెంబర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ శిక్షణ తరగతులు ఐదు రోజులు కొనసాగుతాయి సమయపాలన పాటించాలని వచ్చిన ఆఫీసర్లు ఎంపీడీవో సూచించడం జరిగింది.

# పేదల సొంతింటి కల నెరవేస్తున్న ఉప్పల ట్రస్ట్

**తలకొండపల్లి మార్చ్09 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల బాలమణి ఇంటి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా పూర్తి గోడల నిర్మాణానికి ఇటుకను సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ కోటీశ్వర్, వార్డు సభ్యులు కుమార్, మల్లీశ్వరి జంగయ్య, నాయకులు శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

